


# నవభూమి
## తెలంగాణ
అనుబంధం
21 నవంబర్,2024 గురువారం పేజీలు:4
www.epaper.navabhoomi.in


# పేలిన రియాక్టర్

## ఒక కార్మికుని మృతి..మరో ముగ్గురికి తీవ్రగాయాలు

- జీడిమెట్ల అరోరా రసాయన పరిశ్రమలో పేలిన రియాక్టర్
- అనిల్ అనే కార్మికుడు మృతి చెందగా, మరో ముగ్గురి పరిస్థితి విషమం
- సూరారం పోలీసులపై ఫైర్ సిబ్బంది ఆగ్రహం
- మృతుని బంధువులు పరిశ్రమ ఆందోళన..ఉద్రిక్తత



**కుత్బుల్లాపూర్ - నవభూమిప్రతినిధి:** జీడిమెట్ల అరోరా పరిశ్రమ లో రియాక్టర్‌లో కెమికల్ మిక్స్ చేస్తుండగా అగ్ని ప్రమాదం.జరిగింది. సూరారం కు చెందిన కార్మికుడు అనిల్ మృతి. మరో ముగ్గురు కార్మికుల పరిస్థితి విషమం. ఈ ప్రమాదంలో సూరారం కు చెందిన కార్మికుడు అనిల్ కుమార్ మృతి చెందగా,మరో ముగ్గురు కార్మికులకు తీవ్రగాయాల య్యాయి.. గాయపడిన కార్మికులను సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ కు గుట్టు చప్పుడు కాకుండా తరలించారు. ఆ తర్వాత బందువులకు సమాచారమిచ్చారు.కంపెనీ దగ్గరకు చేరుకున్న భాదిత బందువు లకు సమాచారం ఇవ్వడం లేదు. సంఘటన స్థలానికి చేరుకున్న మృతుని బందువుల రాకతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత నెలకొంది..సూరారం పోలీసులు ఫైర్ సిబ్బంది ఎందుకు సమాచారం ఇవ్వలేదని యాజమాన్యం ను ప్రశ్నించారు..కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు సూరారం పోలీసులు









### బంగారం పెట్టుబడుల పేరుతో
# రూ.300 కోట్లకు పైగా టోకరా

- ముఠాలోని 8 మంది అరెస్టు
- బై బ్యాక్ ఓవెన్ ప్లాట్ స్కీమ్‌లో భాగంగా రూ.8 లక్షల పెట్టుబడితో 2 గుంటల జాగా..నెలకు 4శాతం వడ్డీ,25 నెలల పాటు రూ.32 వేలు పొందే అవకాశం
- గోల్డ్ చిట్స్ స్కీమ్ కింద రూ.5 లక్షలు పెట్టుబడి పెడితే నెలకు రూ. 15వేలు,
- గడువు ముగిశాక మొత్తం రూ.8 లక్షలు చెల్లిసామని నమ్మించారు.
- 3600 మంది నుంచి రూ.300 కోట్లకు పైగా వసూలు

**కూకట్‌పల్లి, నవంబర్ 20, (నవభూమి ప్రతినిధి) :** వివిధ బై బ్యాక్ స్కీమ్స్ బంగారంపై పెట్టుబడులు పెట్టి బారీగా లబ్ది పొందొచ్చని అందినంత దండుకుని రూ.300 కోట్ల కుపైగా టోకరా వేసి మోసగించిన ముఠా లోని ఎనిమిది మందిని సైబరాబాద్ ఆర్థిక నేరాల పరిశోధన విభాగం (ఈఓడబ్ల్యూ) పోలీసులు అరెస్టు చేశారు. ఈఓడబ్ల్యూ డీసీపీ కె ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్ పల్లికి చెందిన కలిదిండి పవన్ కుమార్ ఎం. ఎస్ 12 వెల్త్ క్యాపిటల్ సర్వీస్ ప్రైవేట్ లిమి టెడ్ పేరుతో ఓ సంస్థ ప్రారంభించారు. రావుల సత్యనారాయణ, బి.హరికృష్ణ, వల్లూరు బాస్కర్ రెడ్డి, పగడాల రవి కుమార్ రెడ్డి, కొల్లాటి జ్యోతి, కె. మౌనిక, కర్ముల లావణ్యలతో పవన కుమార్ ఒక ముఠా ఏర్పాటు చేశారు. బై బ్యాక్ ఓవెన్ ప్లాట్ స్కీమ్‌లో భాగంగా రూ.8 లక్షల పెట్టుబడితో రెండు గుంటల జాగాను కొనుగోలు చేయడం ద్వారా నెలకు 4శాతం వడ్డీ పొందవచ్చని, 25 నెలల పాటు రూ.32 వేలు పొందొచ్చని నమ్మించి అనేక మందిని చేర్పించారు. డబుల్ గోల్డ్ స్కీము పేరిట పెట్టుబడి పెడితే ఏడాది తర్వాత దానికి రెట్టింపు బంగారం అందజేస్తామని నమ్మిస్తారు. ఇందుకు బాండ్లు ఇస్తారు. గోల్డ్ చిట్స్ స్కీమ్ కింద రూ.5 లక్షలు పెట్టుబడి పెడితే నెలకు రూ. 15వేలు, గడువు ముగిశాక మొత్తం రూ.8 లక్షలు చెల్లిసామని పేర్కొంటారు. ఇలా 3600 మంది నుంచి రూ.300 కోట్లకు పైగా వసూలు చేశారు. కె పి హెచ్ కాలనీకి చెందిన హరికంట అనే బాధితుడు ఈఓడబ్ల్యూ పోలీసులను ఆశ్రయించగా.. దర్యాప్తు చేపట్టిన పోలీసులు శుక్రవారం నిందితులను అరెస్టు చేశారు.

### బాలుడిపై లైంగిక దాడికి యత్నం

**కూకట్ పల్లి, నవంబర్ 20, (నవభూమి ప్రతినిధి) :** ఓ బాలుడిపై లైంగిక దాడికి యత్నించిన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కూకట్ పల్లి వివేకానందనగర్ లో ఓ పండ్ల వ్యాపారి ఓ బాలుడిపై లైంగిక దాడికి యత్నించాడు. దీంతో బాలుడు కేకలు వేయడంతో స్థానికులు అప్రమత్తమై పండ్ల వ్యాపారిని బంధించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పండ్ల వ్యాపారిని అదుపులోకి తీసుకున్నారు.

# సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆత్మహత్య

## మైండ్ స్పేస్ 13వ అంతస్తు నుంచి దూకి మృతి

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, నవంబర్ 20:** హైటెక్ సిటీ ప్రాంతంలోని మైండ్ స్పేస్ లో విషాదం నెలకొంది. ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి 13వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ దుర్ఘటన సైబరాబాద్ కమీషనరేట్ లోని మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పూర్తి వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గుంటూరు జిల్లా, అమరావతి మండలం, నెమలికలన్ గ్రామానికి చెందిన వంగ నవీన్ రెడ్డి (24) సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. మాదాపూర్ లోని మైండ్ స్పేస్ లో గల బిల్డింగ్ నెంబర్ 12సిలో ఉన్న ఎన్సీఆర్ వోయిక్స్ కంపెనీలోని 13వ అంతస్తు నుంచి బుధవారం రాత్రి 8 గంటల సమయంలో కిందకు దూకాడు. తల పగిలి తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఆత్మహత్యకు గల కారణాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## గచ్చిబౌలిలో పక్కకు ఒరిగిన
# భవనం కూల్చివేత

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, నవంబర్ 20:** గచ్చిబౌలిలోని సిద్ధిక్ నగర్ లో ఐదు అంతస్తుల భవనం అకస్మాత్తుగా పక్కకు ఒరిగింది. భయాందోళనలకు గురైన నివాసితులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని హడావుడిగా కిందకు దిగిపోయారు. భవనం కూలిపోతుందేమోననే భయంతో మూడో అంతస్తులో ఉన్న వ్యక్తి కిందకు దూకడంతో కాలు విరిగి పోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు, జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది, టిఆర్ఎస్ బృందం ఘటనా స్థలానికు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. చుట్టు పక్కల భవనాల్లో నివసిస్తున్న వారందరినీ తక్షణమే ఖాళీ చేయించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్, స్థానిక నాయకులు అర్ధరాత్రి ఇక్కడికి చేరుకున్నారు. శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని తెలుసుకుని తదుపరి చర్యలు చేపట్టారు. వివరాలలోకి వెళితే...
కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్ధిక్ నగర్ లో గల ప్లాట్ నెంబర్ 1639 లోని 50 గజాల స్థలంలో యజమాని లక్ష్మణ్ రెండేళ్ల క్రితం ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఐదు అంతస్తుల భవనం నిర్మించాడు. మొత్తం 10 ఫ్లాట్లు చేసి కిరాయికి ఇచ్చాడు.

## రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు కొరకు దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్

**ఆసిఫాబాద్-నవభూమి న్యూస్ :** వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన దివ్యాంగులు, దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తులు, దివ్యాంగుల కొరకు పని చేస్తున్న వివిధ సంస్థల నుండి రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు-2024 కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 3వ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఎంపిక అయిన వారికి రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు ను అందించడం జరుగుతుందని, ఇందుకుగాను వివిధ క్యాటగిరీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తుందని తెలిపారు. అర్హత, ఆసక్తి గల దివ్యాంగులు, దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న వ్యక్తులు, సంస్థలు ఈ నెల 29వ తేదీ లోగా తమ దరఖాస్తును హైదరాబాద్ లోని మలక్ పేటలో గల దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ-సంచాలకులు కార్యాలయంలో సమర్పించాలని, దరఖాస్తును ఆన్ లైన్ లో %షిషి.షిఎంష్.వశ్రీఖఅస్త్రుఋఖు.స్త్రశీజ.ఱఅ% పొందవచ్చని, వివరాలకు దివ్యాంగుల టోల్ టోల్ ఫ్రీ నెంబర్ 155326 లో సంప్రదించవచ్చని తెలిపారు..

## కంటోన్మెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి మధు కార్ నాయక్‌కు సన్మానం



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, నవంబర్ 20 :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ అధికారిగా బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కంటోన్మెంట్ బిఆర్ఎస్ నాయకులు సన్మానించి అభినందనలు తెలిపారు . బుధవారం కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయంలో మధుకర్ డి నాయక్ ను మర్యాదపూర్వకంగా బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీ ఎన్ శ్రీధర్ శ్రీనివాస్, కంటోన్మెంట్ బోర్డ్ మాజీ సభ్యులు పి శ్యాం కుమార్ ల ప్రతినిధి బృందం మధుకర్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. నిరంతరము ప్రజలకు అందుబాటులో ఉండి ఆయన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే అధికారిగా ప్రజల మద్దతు పొందాలని వారు కీర్తించారు . కార్యక్రమంలో నాయకులు పనస సంతోష్ , శ్రీనివాస్ రెడ్డి ఇతర నాయకుడు పాల్గొన్నారు .

## బైకును ఢీకొట్టిన కారు

### ప్రమాదంలో బైక్ చోదకుడు మృతి





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి నవంబర్ 20 ( నవభూమి) :** భీమారం మండల కేంద్రంలో అవడం క్రాస్ రోడ్డుకి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ స్కూలు బస్సు డ్రైవర్ దుర్మరణం చెందాడు.జైపూర్ మండలం రసూలపల్లి గ్రామానికి చెందిన ఆకుదారి మల్లేష్, వయస్సు 28 సంవత్సరాలు వృత్తి స్కూల్ బస్సు డ్రైవర్ ఉదయం 6.30 గంటల ప్రాంతం లో భీమారం ఉప్పల బొగూడ దగ్గర బైక్ పై వెళుతుంటే, %ూ్రా28జుదీ% 8595 నెంబర్ గల కారు డ్రైవర్ బైకును వెనుక నుండి ఢీకొట్టి పారిపోగ మల్లేష్ మృతి చెందినాడు.మృతుడి తల్లీ ఆకుదారి రాజు పిర్యాదు మేరకు ఈ సంఘటన మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జైపూర్ ఏసీపీ ఏ.వెంకటేశ్వర్ తెలిపారు.

## విద్యార్థినీ విద్యార్థులు యువతి యువకులు గ్రంథాలయాలను

# ఉపయోగించుకుని విజ్ఞానవంతులు కావాలి

◆ తెలంగాణ శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి









**వికారాబాద్ నవంబర్ 20 నవభూమి జిల్లా ప్రతినిధి :** జిల్లా లో గ్రంథాలయాలను ఉపయోగించుకొని విజ్ఞాన వంతులు కావాలని తెలంగాణా రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారము గ్రంథాలయ చైర్మెన్ అధ్వర్యంలో పట్టణం లోని అంబేద్కర్ భవనము నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల జిల్లా స్థాయి ముగింపు కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోని 17 గ్రంథాలయాలలో 3 లక్షల పదివేల పుస్తకాలు ఉన్నాయని, పుస్తక పఠనం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, గ్రంథాలయ పుస్తకాలు చదవడం వలన కొత్త విషయాలు తెలుస్తాయని, ఉన్నత స్తానానికి చేరుకోవడానికి తోడ్పడతాయని అన్నారు. వికారాబాద్ జిల్లా గ్రంథాలయంలో అధ్యయనం చేసిన ఎంతోమంది మేధావులుగా పెద్ద ఉద్యోగస్తులుగా ఎదిగారన్నారు.వికారాబాద్ జిల్లా గ్రంథాలయం ఉమ్మడి రంగా రెడ్డి జిల్లాలో కుడా పేరు ప్రఖ్యాతులుకలిగి ఉన్నదని అన్నారు ఉపాధ్యాయులు గ్రంథాలయాలను విద్యార్థులు సందర్శించడం, పుస్తక పఠనం పైన అవగాహన కల్పించి వారు అలవాటు పడేలా చూడాలన్నారు.జిల్లా లో ప్రతి మండలంలో గ్రంథాలయం ఏర్పాటు చేసుకునే అవసరమున్నదని, జిల్లాలోని అన్ని గ్రంథాలయాల అభివృద్ధికి నిధులను సమకూరుస్తామని, మండలాలలో గ్రంథాలయాల ఏర్పాటుకు తెలంగాణా రాష్ట్ర శాసన సభ్యులతో కలిసి మావంతు కృషి చేస్తామన్నారు. న్రుత్య ప్రదర్శన చేసిన విద్యార్థులకు మెడల్స్ ప్రధానం చేసారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రాజేష్ రెడ్డి. లైబ్రరి సెక్రటరీ సురేష్ బాబు , మాజీ జెడ్పిటిసిలు మహిపాల్ రెడ్డి ముత్తహర్ షరీఫ్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్ సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సియం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు

# సద్వినియోగం చేసుకోవాలి

◆ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి



**వికారాబాద్ నవంబర్ 20 నవభూమి జిల్లా ప్రతినిధి :** ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా భవన్ లో బుధవారం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ ముఖ్య మంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుపేద రోగులకు రాజీవ్ ఆరోగ్యశ్రీ తోపాటు సీఎం ఆర్ ఎఫ్ నిధులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ప్రతి ఒక్క లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతరెడ్డి మర్పల్లి మాజీ ఎంపీపీ నర్సింలు ముదిరాజ్ కౌన్సిలర్లు వేణుగోపాల్ రెడ్డి జై దు పల్లి మురళి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ మోముల రాజ్ కుమార్ వెంకట్ రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్ ప్రభాకర్ రెడ్డి ఖలీల్ ఆనంద్ శివానంద్ కాంగ్రెస్ నాయకురాలు పల్లవి బుచ్చయ్య బంద్ య్యా మల్లయ్య రంగరాజ్ హనుమంతు రాజు గౌడ్ శ్రీకాంత్ సురేష్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజా పాలన కళాయాత్ర





**కురవి నవంబర్ 20 నవభూమి :**ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో కురవి మండలం తిరుమలాపురం, మోదుగుల గూడెం, గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై టీం లీడర్లు గిద్దె రాంనర్సయ్య, బండ వెంకన్న, రవీందర్ గౌడ్, నేతృత్వంలో సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

### నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు







**రాయపర్తి నవంబర్ 20 (నవభూమి) :** రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలినేని శ్యాం సుందర్ రావు . ఈ రోజు ఉదయం గుండె పోటుతో మరణించగా, వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన.రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు .ఈ కార్యక్రమంలో గోపాల్ రావు మరియు మండల పార్టీ నాయకులు కర్ర రవీందర్ రెడ్డి, వేణుగోపాల్, ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, పూస మధు ,కొమ్మురాజు, మహేష్, శ్రీధర్, గోపి, యూసుఫ్ (ఆర్టిస్ట్) పురుషోత్తం స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు నేటి యువతకు దేవాలయాలు

- గ్రంథాలయాలకు వస్తే పరిచయం తోపాటు సమాజం విలువలు తెలుస్తాయి
- జిల్లాగ్రంథాలయ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి
- జిల్లా గ్రంథాలయంలో 28వేల పుస్తకాలు
- త్వరలో గ్రంథాలయ ప్రాంగణంలో పార్క్ ఏర్పాటు





**మెదక్ ప్రతినిధి నవభూమి :** జీవితంలో పుస్తకాలు మనకు విజ్ఞానంతో పాటు అనేక సమస్యలకు పరిష్కారం చూపుతూ పరిచయ వేదికగా మారుతాయి అని మెదక్ గ్రంథాలయ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 57వ గ్రంథాలయ ముగింపు వారోత్సవాలలో భాగంగా గత వారం రోజు నుండి వివిధ అంశాలపై విద్యార్థులకు జరిగిన పోటీలలో విజయం సాధించిన విద్యార్థిని ,విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తకం మన జీవితంలో ఒక భాగం అని ఈ పుస్తకం ద్వారా సమాజంలో జీవించే విధానం తెలుస్తుందని అన్నారు. ప్రస్తుతం తల్లిదండ్రులు తమ పిల్లలను ఉద్యోగాల కోసమే చదివించుచున్నారని పాఠశాలలో సైతం తరగతి గదులకే పరిచయం అయ్యేలా పాఠ్యాంశాలు ఉండడంతో సమాజం గురించి తెలుసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయాలకు పంపిస్తే కొత్త పరిచయాలతో పాటు సమాజంలోని జరుగుతున్న పరిణామాలు సైతం తెలుస్తాయని సూచించారు. ప్రస్తుతం మెదక్ జిల్లా గ్రంథాలయంలో 28 వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే త్వరలోనే గ్రంథాలయ పరిసర ప్రాంతంలో పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. దీంతోపాటు జిల్లాలోని అన్ని గ్రంథాలయా లను పరిశీలించి సమస్యలు ఉంటే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాధాకృష్ణ, ఆర్డీవో రమాదేవి, ఎంఈఓ నీలకంఠం, గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ గ్రంథాలయ నిర్వాకులు నరేందర్ రెడ్డి తో పాటు సిబ్బంది ఉన్నారు.

# మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు డ్రమ్స్

- ఆట వస్తువులు ప్రధానం చేసిన వి.పి.జి వారియర్స్ టీం







**వీపనగండ్ల నవంబర్ 21 నవభూమి :**వీపనగండ్ల మండల కేంద్రంలో దీపావళి గంగమ్మ జాతర సందర్భంగా నిర్వహించినటువంటి విపిఎల్ 4లో సీజన్లో రెండో బహుమతి సాధించినటువంటి వారియర్స్ టీం వారి గెలుపు పొందిన ప్రైజ్ మనీ తో మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యార్థులకు ఆట వస్తువులను అదేవిధంగా డ్రమ్స్ ను అందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి టీం స్పాన్సర్ మదుగని బాలపీరు అదేవిధంగా టీం కెప్టెన్ మధుగని నరేష్ యాదవ్ మాట్లాడుతూ,,, గత నాలుగు సంవత్సరాలుగా విపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో ఈ సంవత్సరం మాకు ద్వితీయ బహుమతి రావడం జరిగింది. అందులో భాగంగానే మాకు వచ్చిన ప్రైజ్ మనీని ఏదైనా మంచి కార్యక్రమానికి ఉపయోగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగింది మాకు ఈ క్రీడలో విజయం సాధించిన దానికంటే ఈ కార్యక్రమం చేయడమే మాకు ఎక్కువ సంతృప్తిని ఇచ్చింది అన్నారు వి పి జి వారియర్స్ టీం సభ్యులు, కేజీబీవీ ఎస్ఓ అరుణ మాట్లాడుతూ,, మా పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులు అసెంబ్లీకి సంబంధించిన డ్రమ్స్ అందించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీం సభ్యులు అదేవిధంగా కేజీబీవీ స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి







**ఆసిఫాబాద్-నవభూమి న్యూస్ :** కొమరం భీమ్ ఆసియా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాజీ ఎమ్మెల్యే త్రం సక్కు అన్నారు. బుధవారం రోజున తిర్యాణి మండలంలోని రొంపల్లి గ్రామంలో కొమరం భీమ్ 84వ వర్ధంతి సందర్భంగా కొమరం భీమ్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసుల అభివృద్ధి సాధించాలంటే విద్యతోపాటు వ్యవసాయంలో రాణించాలని వారు పేర్కొన్నారు. సాంప్రదాయాలను సంస్కృతిని మర్చిపోతే ఆదివాసుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని హెచ్చరించారు. ఆదివాసులు గుర్తింపు పొందేది వ్యవసాయం సంస్కృతి సంప్రదాయాలతోనేనని వారి పేరు కొన్నారు భూమికోసం భుక్తి కోసం పోరాటం చేసిన ఆదివాసి వీరుడు కొమరం భీమ్ ఆశయాలను సాధించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఆదివాసి యువత పెద్ద ఎత్తున ఉద్యోగాలు సాధించినప్పుడే ఆదివాసి సమస్యలు పరిష్కారానికి మార్గం ఏర్పడుతుందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొమరం భీం మనవడు కొమరం సోనేరావు గోండ్ వాన జాతీయ అధ్యక్షులు అర్జు మాస్టర్, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, రాజ్ గోండ్ సేవా సమితి నాయకులు తిరుపతి, మానవ హక్కుల జాతీయ నాయకులు లింగరావు, జిల్లా సర్మిడి కుర్సేంగ మొతిరం, కొమరం భీమ్ నిర్వాహన కమిటీ అధ్యక్షులు బాధిరావు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమండ్ల జగదిష్, జిల్లా నాకపోడు సంఘం అధ్యక్షులు బొమ్మల దశరథం ఆదివాసి సంఘాల నాయకులు ఉపాధ్యాయులు గ్రామాల పటేలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి బిఆర్ఎస్ నేతలకు వినతిపత్రం



**మహబూబాబాద్ టౌన్ నవంబర్ 20 నవభూమి ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఆశా వర్కర్లకు పెట్టిన డిమాండ్లను నెరవేర్చే విధంగా కృషి చేసి వారికి నెలసరి 18,000 వేల స్థిర వేతనం ,ఉద్యోగ భద్రత ,హెల్త్ కార్డు మరియు ఎక్సగ్రేషియా తదితర అంశాలను ప్రభుత్వం దృష్టికి తెలుసుకొని వెళ్లి పరిష్కరించాలని ఎమ్మెల్సీ రవీందర్ రావు,మహబూబాబాద్ మాజీ ఎంపీ,భారాస జిల్లా అధ్యక్షులుకవిత మాలోత్,ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ కు వినతిపత్రాన్ని అందజేసిన ఆశా కార్యకర్తల సంఘం బాధ్యులు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రవీందర్ రావు, ఆశా వర్కర్ల హక్కులను సాధించేందుకు పూర్తి మద్దతు ఇస్తామని తెలిపారు.

# విగ్రహ పున ప్రతిష్టాపనకై 20,000 విరాళం



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** బాలానగర్ మండల పరిధిలోని మొదంపల్లి గ్రామానికి చెందిన శివాలయ విగ్రహ పున ప్రతిష్టాపనకై బాలనగర్ మండల బారాస సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి, శ్రీనివాస్ రావు లు కలిసి బుధవారం 20,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ మండలం సీనియర్ నాయకులు శ్రీనివాస్ రావు, గోపాల్ రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ సుదిని శివానందరెడ్డి, గణేష్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఇటీవల జరిగిన గ్రామ దేవాలయ సమస్యను దృష్టిలో ఉంచుకొని మరల పునరావృత్తం కాకుండా చూసుకోవాలని కోరారు. ఐక్యమత్యమే మహాబలం అని సూచించారు.

# దేవాలయాల జోలికి వెళితే కాళ్లు చేతులు విరగొడతా..ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హెచ్చరిక



**షాద్‌నగర్ నవభూమిప్రతినిధి :** దేవాలయం, మసీదు, చర్చి లాంటి ప్రాంతాల్లో భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరు పూనుకున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు పాల్పడితే కాళ్లు చేతులు తానే విరగ్గొట్టి జైలుకు పంపిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి హెచ్చరించారు. గత రెండు రోజుల క్రితం బాలనగర్ మండలం మొదంపల్లి గ్రామంలోని శివాంజనేయ దేవాలయంలో శివలింగాన్ని ధ్వంసం చేయడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి వాటిని ఎవరు కూడా ఎంకరేజ్ చేయవద్దని, పోలీసు శాఖకు కూడా తాను సీరియస్గా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మతసామరసంతో గ్రామంలో స్నేహభావం వెల్లి విరుస్తుందని, కొందరి వ్యక్తుల వల్ల శాంతియుత వాతావరణం చెడుతోందని స్పష్టం చేశారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఎవరు కూడా ఇలాంటి సంఘటనలు పాల్పడిన పార్టీల కతీతంగా ఖండించాలని, వీటిని అసలు సహించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గతంలో గ్రామానికి 5 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చానని, ఇచ్చిన మాట ప్రకారం దేవాలయానికి ఐదు లక్షలు ఇస్తానని వెంటనే పున ప్రతిష్ట నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్, సీనియర్ నాయకులు కేఎస్ఆర్ వెంకట్ రెడ్డి, దత్తాత్రేయ, తిరుపతి, వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్సాఫ్ టు బయ్యారం పోలీస్..!!

- ఏడు రోజుల్లోనే పోయిన ఫోను వెతికిచ్చిన పోలీసులు..
- సాంకేతిక పరిజ్ఞానంతో సమస్య పరిష్కారం
- సంతోషం వ్యక్తం చేసిన బాధితులు
- బయ్యారం పోలీసులకు ప్రజల నుంచి అభినందన వెల్లువలు
- ఫోన్లో చోరీకి గురికాకుండా జాగ్రత్తగా ఉండాలి
- బయ్యారం సబ్ ఇన్‌స్పెక్టర్ కోగిల తిరుపతి



**బయ్యారం-నవభూమి**

మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల పరిధిలోని గంధంపల్లిలో ఈ నెల జరిగిన 13 తారీఖున ఓ వివాహ కార్యక్రమానికి హాజరైన పోలోజు సృజన ఆ కార్యక్రమం ముగించుకుని తిరుగు ప్రయాణంలో తన మొబైల్ ఫోను వివాహ కార్యక్రమంలో పోయిందని తెలుసుకొని అదే రోజు స్థానిక బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు అందుకున్న బయ్యారం పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి సాంకేతిక పరిజ్ఞానంతో ఆపరేటర్ చేపూరి అనిల్ మొబైల్ ఫోన్ వరంగల్ ప్రాంతంలో గుర్తించారు. అనంతరం గుర్తించిన మొబైల్ ఫోన్ ను బయ్యారం పోలీస్ సిబ్బంది రికవరీ చేసి ఎవరైతే సృజన అనే మహిళ మొబైల్ ఫోన్ పోగొట్టుకుందో ఆమెకు సంబంధించిన బంధువులకు బుధవారం నాడు బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ కోగిల తిరుపతి మొబైల్ ఫోన్ ను అందించారు.

ఈ సందర్భంగా ఎస్సై తిరుపతి మాట్లాడుతూ మొబైల్ ఫోన్లను చోరీకి గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న, అపరిచితులు చోరీ చేసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. రాదనుకున్న ఫోన్ ను రికవరీ చేసి ఇవ్వడంతో సదరు మహిళ వారి బంధువులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. పోయినా ఫోన్ ను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులకు బయ్యారం మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# వికలాంగుల పెన్షన్ రూ.4016/- నుండి రూ.6000/- వేలకు పెంచాలి

- వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి
- వికలాంగుల 2016 చట్టం అమలు చేయాలి
- వికలాంగుల సంక్షేమ శాఖ స్వాతంత్ర స్వయం ప్రతిపత్తి శాఖ ఏర్పాటు చేయాలి
- ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం సిగ్గుచేటు
- హామీలను అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
- జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ

**బయ్యారం-నవభూమి**

మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు యం డి పాషా అధ్యక్షతన రెండో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు జాతీయ నాయకులు మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో వికలాంగులకు ఆరు వేలు పింఛన్ వృద్ధులు, వితంతువులకు,చేనేత కార్మికులకు,గీత కార్మికులకు నాలుగు వేలు పింఛన్ ఇస్తానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, వికలాంగులతో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం సిగ్గుచేటని విమర్శించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామాల్లో ఓట్లను అడిగే నైతిక హక్కు ప్రభుత్వానికి లేదని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేసి ఓటు పరంగా రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల సత్తా చాటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు.ఈ దీక్షలో పాల్గొన్న వారు వీహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు అబ్బూరి వినోద్ రెడ్డి, చలగోల వెంకన్న, జిల్లా అధికార ప్రతినిధి భూక్య వెంకన్న ,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు బైగల్ల సహదేవుడు, జేరిపోతుల నారాయణ గండమల్ల సంజీవ జిల్లా కార్యదర్శి జల్లే ఉపేందర్, గుల్ల శ్రావణ్,జిల్లా నాయకులు దొంతు వెంకన్న, వీహెచ్పీఎస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు తంగళ్ళపల్లి మంజుల, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి సుమతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మార్క రాము, బూర్ల ఉపేందర్ గౌడ్, రషిద, చామకూరి రాంబాబు, ఎం ఎస్ పి జిల్లా ప్రచార కార్యదర్శి కందిపాటి బిక్షపతి, జిల్లా నాయకులు ఈదురు సైదులు, రమ,సోని,తదితరులు పాల్గొన్నారు.



# బ్రిడ్జి రోడ్డు నిర్మాణంతో అవస్థలు పడుతున్న ప్రజలు

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** బాలనగర్ మండల కేంద్రంలో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టడంతో ప్రజలు ప్రయాణికులు వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని, వెంటనే ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాలు చూపిస్తే బాగుంటుందని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం ఈ మేరకు వారువిలేకరులకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొంటూ.. అత్యవసర సమయాల్లో



ఆసుపత్రికి వెళ్లాలన్న రోడ్డు నిర్మాణం దృష్ట తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. చౌరస్తా నందు రోడ్ దాటాలంటే భయంగా ఉందని అటు తాసిల్దార్ ఆఫీస్, ఎంపీడీఓ కార్యాలయాలకు వెళ్లాలంటే వెళ్లలేని దుస్థితి ఏర్పడిందని, జీవీకే నోవపాన్ దగ్గర మలుపుకొని రావాల్సిన పరిస్థితి దాపరించిందని అన్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు చాలా ఇబ్బందులు పడుతూ వెళుతున్నారని పేర్కొన్నారు. తాత్కాలికంగా రోడ్ దాటేటట్లు చూడాలని నేషనల్ హైవే వాళ్లను కోరారు. భవాని మాత టెంపుల్ దగర లేదా హిల్ పార్క్ దగర క్రాసింగ్ చూడాలని బీ ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు వెంకటచారి, శ్రీనివాసరావు, గుడిసెలా యాదయ్య, చిల్కమరి నర్సిములు తెలిపారు.